236) శంకరాభరణం

ప॥ శరణన్న విభీషణు గరుణ గాచినవాడు । పరికింప దారకబ్రహ్మమా యీరాముడు ॥

చ॥ ఆలికై విల్లువిఱిచి వాలికై యమ్ము వేసిన- । వాలుమగటిమిగలవాడా వీడు ।
ఱాలను జలధిగట్టి కేలను మోక్షమిచ్చి । యేలెను జటాయువును యీతడా రాముడు ॥

చ॥ మింటికట్లు దెగనేసి యంటి పగసాధించి । దంటరాకుమారుడు తా నీశూరుడా ।
బంటుగా వాయుజునేలి నంటు సుగ్రీవునితో జేసి । కంటకరావణవైరి ఘనుడా యీరాముడు ॥

చ॥ రాకాసుల మర్దించి కాకాసురు నటు గాచి । మైకొన్న జానకీరమణు డితడా ।
యీకడ శ్రీవేంకటాద్రి నిరవై తాను నున్నాడు । దీకొన్న ప్రతాపపుదేవుడా యీరాముడు ॥